GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 08-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# భూములు లాక్కోవడం దుర్మార్గం

- ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ పై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు స్పష్టతనివ్వాలి.
- ఇష్టానుసారంగా ట్రిబుల్ ఆర్ అలాట్ మెంట్ మార్చడం సరికాదు..
- రైతులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే సహించేది లేదు..
- రైతులు భూమికు నమ్ముకుని జీవిస్తే..కాంగ్రెస్ సర్కార్ భూమి అమ్ముకొని బ్రతుకుతోంది.
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి..
- చిట్టిగిద్ద,చించల్ పేట్ రైతులను పరామర్శ..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతులున్న రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వమని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి అన్నారు. నవాబ్ పేట్ మండలంలో పోలీసులు అరెస్ట్ చేసిన చిట్టిగిద్ద,చించల్ పేట్ రైతులను మంగళవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత



2లో

# మైలార్‌దేవ్‌పల్లిలో కురిసిన భారీ వర్షం

కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి భారీగా చేరిన వర్షం నీరు

సబ్‌స్టేషన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

2లో




# రోడ్లను ఆక్రమిస్తున్న వ్యాపారులు..!

- కొంచెం కొంచెంగా కబ్జాకోరల్లో మాల్ రహదారి..!?
- వాహనదారుల ఇక్కట్లు, పార్కింగ్ కు కష్టాలు..!?
- రోడ్లపైకి వస్తున్న వ్యాపారాల సూచిక బోర్డులు, డెమో వస్తువులు!?
- హైదరాబాద్ ట్రాఫిక్ ని తలపిస్తున్న మాల్ ప్రాంతం..!?
- నిత్యం ప్రమాదాలు జరిగే ఆ రహదారిపై అధికారుల నిఘా కరువు..!?

2లో

# రోడ్డును ఆక్రమిస్తున్న వ్యాపారులు..!?

నల్లగొండ నిఘా ప్రతినిధి( క్రైమ్ మిర్రర్): నిత్యం ప్రమాదాలు జరిగే రహదారిపై, అధికారుల నిఘా కరువైంది.. అటు రంగారెడ్డి, ఇటు నల్లగొండ పట్టణాలను, కలుపుకొని ఉండే మాల్ రద్దీ ప్రాంతంగా మారింది.. నిత్యవసర వస్తువులే కాకుండా, హైదరాబాద్, నల్లగొండ, ఆంధ్ర బార్డర్లను వెళ్ళడానికి మాల్ అడ్డా అనే చెప్పుకోవాలి.. నిత్యం జనసంచారం ఉండే ఈ ప్రాంతంలో, ట్రాఫిక్ సమస్యలు కూడా ఎక్కువేనని చెప్పుకోవాలి..!? ఇది ఇలా ఉండగా వ్యాపారులు రహదారులను కబ్జా చేస్తూ, రోడ్లపైనే సూచిక బోర్డులు, డెమో వస్తువులు పెట్టి, వాహనదారులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు.!? చిరు వ్యాపారుల దగ్గరి నుండి, పెద్ద వ్యాపారుల వరకు మాల్ రోడ్లను తమ అడ్డాలుగా మార్చుకుంటున్నారు..!? రోడ్లపైనే వాహనాలు నిలపడం, రోడ్లపైనే వ్యాపారాలు పెట్టడంతో, మాల్ మరింత రద్దీగా మారిపోయింది.. నిత్యావసర వస్తువుల నుండి, వ్యాపార సరుకుల వరకు మాల్ సుపరిచితమే.. మద్రిగూడ ఎక్స్ రోడ్డులో ఉండే ట్రాఫిక్, కొంతమేరకు హైదరాబాద్ ను తలపిస్తుందంటున్నారు స్థానికులు. మార్బుల్స్ వ్యాపారులు ఏకంగా, రోడ్డును తమ సొంత జాగలా మలుచుకొని, డెమోను బయట పెట్టడంపై అనేక విమర్శలకు దారితీస్తుంది. రోజు వారి చిరు వ్యాపారులు తమ పరిధిలో, వ్యాపారం చేసుకుంటున్నప్పటికి, పెద్ద



వ్యాపారులు మాత్రం రహదారులను కబ్జా చేస్తున్నారు.!? ఆర్అండ్బి అధికారులతో పాటు, సమన్వయ అధికారులు చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# భూములు లాక్కోవడం దుర్మార్గం..





(మొదటి పేజీ తరువాయి)

ఇంద్రారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ భూములు కోల్పోకుండా తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్ళితే పోలీసులు వారిని మధ్యలో అడ్డుకొని అరెస్టు చేయడం బాధాకరమన్నారు.త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులు ఏకతాటి పైకి వచ్చి కమిటీని వేసుకోవాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని రైతుల భూములను లాక్కుంటోందని విమర్శించారు.రైతులు తమ భూమి నమ్ముకొని జీవిస్తుంటే,కాంగ్రెస్ ప్రభుత్వం భూమిని అమ్ముకుని బ్రతుకుతోందని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలో రైతుల భూములపై ??దేగులు వెళ్లుతున్నాయని మండిపడ్డారు.సీఎం సొంత జిల్లా అయినా రైతుల బాధలను ఆయన పట్టించుకోలేదని విమర్శలు చేశారు.రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పు,రైతుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు,ఆరోపణలతో పాటు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలనీ అన్నారు. భూస్వాములు, రియల్ వ్యాపారులు, నాయకుల భూములు తప్పించి సన్న కారు రైతుల పొలాల నుంచి ట్రిపుల్ఆర్ రోడ్డు అలైన్మెంట్ చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.రైతుల భూములకు రక్షణగా ఉంటానని, అధైర్య పడవద్దని, కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో రైతులు పంట భూములు కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. పచ్చని పొలాల గుండా అలైన్మెంట్ చేసి, రైతన్న నోట్లో మట్టి కొడుతున్నారన్నారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్తో రేవంత్ తీరు రైతులకు శాపంగా మారాయన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుపై రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.అనంతరం భూములు కోల్పోతున్న మహిళ రైతులను మాజీ మంత్రి ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా చిట్టిగిద్ద, కేశవ పల్లి గ్రామాల మధ్య ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలను, కొట్టుకపోయిన రోడ్డును పరిశీలించారు.నవాబుపేట్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాదారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాములు,మరి కొంతమంది నాయకులను బీఆర్ఎస్ కండువా కప్పి మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్,మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి బందయ్య గౌడ్,మండల గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి,ముఖ్య సలహాదారు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్,పురుషోత్తం చారి,ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,ముఖ్య నాయకులు గౌస్,వేమా రెడ్డి,నరేందర్ రెడ్డి, సుభాన్ రెడ్డి,మాణిక్యరెడ్డి, సుధాకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,తలారి శేఖర్,కావలి రాజు, రైతులు కృష్ణారెడ్డి,పద్మారావు,చాన్ పాషా, సురేందర్, సత్యనారాయణ,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవ్పల్లిలో కురిసిన భారీ వర్షం



గండిపేట(క్రైం మిర్రర్): మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలో సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు కాటేదాన్ పారిశ్రామికవాడలోని విద్యుత్ సబ్స్టేషన్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో కాటేదాన్ సబ్స్టేషన్ నుంచి వెళ్లే విద్యుత్ సరఫరాను అధికారులు రాత్రి నుంచి పూర్తిగా నిలిపివేశారు. సమాచారాన్ని డిఆర్ఎఫ్ సిబ్బందికి తెలపడంతో వారు సబ్స్టేషన్లోకి వచ్చి నీటిని బయటకు పంపించే చర్యలను ప్రారంభించారు. మోటర్ పంపుల ద్వారా కష్టపడి నీటిని బయటకు పంపించారు. ఇదిలా ఉండగా గత కొన్ని సంవత్సరాలుగా చిన్నపాటి వర్షానికి కాటేదాన్ విద్యుత్ సబ్స్టేషన్లోకి వరద నీరు రావడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడం అలవాటుగా మారిపోయిందని స్థానికులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కాటేదాన్ విద్యుత్ సబ్స్టేషన్లోకి వరద నీరు చేరుకోవడంతో సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ డైరెక్టర్ నర్సింహులు మంగళవారం ఉదయం సబ్స్టేషన్కు చేరుకున్నారు. డిఆర్ఎఫ్, విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేసి వరద నీటిని తొలగింపు పనులను పర్యవేక్షించారు.

## విధులకు విరామం ఇచ్చిన 104 ఉద్యోగులు

చండూరు,క్రైమ్ మిర్రర్: 104 ఉద్యోగులను ప్రభుత్వ ఆసుపత్రులలో ఫార్మసిస్టులుగా ల్యాబ్ టెక్నీషియన్లుగా ఇతర విభాగాల్లోకి తీసుకున్నారు. ఫార్మసిస్టులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు గత ఏడు నెలలుగా జీతాలు రావడం లేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఇందుకు సంబంధించి ఉన్న 104 ఉద్యోగులు విధులకు విరామం ఇచ్చారు. తమకు వేతనాలు ఇచ్చి కంటిన్యేషన్ చేయాలని రవాణా భత్యం ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ ను కలిసి విన్నతి పత్రం ఉచ్చారు. ఉద్యోగులు విధులకు విరామం ఇవ్వడంతో ఆసుపత్రులలో ఇబ్బందులు తప్పడం లేదు. చండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులకు విరామం ఇవ్వడంతో రక్త పరీక్షలకు ఇబ్బందిగా మారింది. వైద్య సిబ్బందిని రక్త పరీక్షల కోసం అదనపు బాధ్యతలు ఇస్తున్నారు. దీనికి తోడు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని టీహబ్ లో పని చేసే ఆరుగురు 104 ఉద్యోగులు కూడా విధులకు విరామం ఇవ్వడంతో అక్కడ కూడా సమస్య ఏర్పడింది. దీంతో జిల్లా వ్యాప్తంగా కూడా రక్త పరీక్షలకు సంబంధించి ఆటంకం ఏర్పడిందని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



# ఖమ్మం జిల్లా బిజేపి పార్టీ ఉపాధ్యక్షులుగా వీరవెల్లి రాజేష్ గుప్తా

- నాకు బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు
- స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతాము



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బిజేపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా వీరవెల్లి రాజేష్ గుప్తా నియామకమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్త పేర్కొన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా తనను నియమించిన పార్టీ అధినాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు తనకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించడం తనకు ఒక గొప్ప అవకాశం అని ఈ ఎన్నికల్లో బిజేపీ సత్తా ఎంటో చూపించాల్సిన ఆవశ్యకత కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తనతో పాటు మిగితా కార్యవర్గంపై ఉందన్నారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహ మంత్రి బండి సంజయ్ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్ శీలం పాపారావు వాకధాని పుల్లారావు పాటు ఇతర అదినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి మేరకు పార్టీ పటిష్టతకు స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొంగర వెంకటేశ్వరరావు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** టీజీవో భవనం నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం సాయంత్రం ఏడు గంటలకు జరిగింది.. ఈ కార్యక్రమానికి టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి (ఎలక్షన్ ఆఫీసర్) అధ్యక్షులుగా వ్యవహరించడం జరిగింది. ఇప్పటివరకు ఖాళీగా ఉన్న అధ్యక్ష పోస్ట్ ని కొంగర వెంకటేశ్వర్లు (ఏడిఏ) ని కార్యవర్గ సభ్యులు చే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న మల్లెల రవీంద్ర ప్రసాద్ కీ ఖాళీగా ఉన్న అసోసియేట్ ప్రెసిడెంట్ పోస్ట్ ని కార్యవర్గ సభ్యులుచే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అదేవిధంగా జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ ని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. ఖాళీ అయిన ట్రెజరర్ పోస్ట్ ని డాక్టర్ సూరంపల్లి రాంబాబు కి కార్యవర్గ సభ్యులు చే ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ పుష్పరాజ్ ఎం సతీష్ తమ్మిశెట్టి శ్రీనివాస్ శ్రీమతి అరుణ కుమారి గోపాలకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు కార్యదర్శి డాక్టర్ బి రవికుమార్ డాక్టర్ కే కిరణ్ కుమార్ డాక్టర్ బి శ్రీనివాస్ అదేవిధంగా అగ్రికల్చర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భాస్కర్ వారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పాఠశాలలను అకస్మిక తనిఖీ చేసిన డీఈఓ




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వెల్దండ, చారకొండ మండలాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అల్లాపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూపల్లి పాఠశాలలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులను, పాఠశాల పరిసరాలు, వంట గదులను తనిఖీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం ను కూడా పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించి.. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే తరగతి గదిలో విద్యార్థులకు గణిత సబ్జెక్టులపై బోధన చేసి విద్యార్థులకు గణితంలో మేలుకోలను నేర్పించారు. గణితం పై ఆసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా బోధనా పద్ధతులు చేపట్టాలని సూచించారు. డిఇఓ రమేష్ కుమార్ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

## రఘునాథ్ పాలెం జడ్పీటిసి బరిలో మొహమ్మద్ రసూల్(రఫీ)



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జడ్పీటిసి బరిలో ఆర్ఎంపి వైద్యుడు మైనార్టీ నేత మహమ్మద్ రసూల్(రఫీ) బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. రఘునాథపాలెం మండలంలో ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తూ మండలంలో పలు గ్రామాలలో పరిచయం కలిగి ఉండటంతో పాటు టిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. రఘునాథపాలెం మండలంలో పలు సేవ కార్యక్రమాల సైతం నిర్వహించారు. మహమ్మద్ రఫీ గతంలో ఖమ్మం ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం జడ్పీటిసిగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# దేశద్రోహిగా పరిగణించి కఠినంగా శిక్షించాలి. -కట్టెల



**యదాద్రి భువనగిరి, అక్టోబర్ 07(క్రైమ్ మిర్రర్):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి( సిజెఐ ) జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో దాడి చేసిన మతోన్మాది రాకేష్ కిషోర్ ని దేశద్రోహిగా పరిగణించి కఠిన శిక్ష విధించాలని జూనియర్ అడ్వకేట్ కట్టెల లింగస్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హిందూ మతోన్మాదం భారతదేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనుధర్మాన్ని తీసుకురావాలని చూస్తుంది. అందులో భాగమే ఈ దాడులు అని ఆయన అన్నారు. ప్రతిరోజూ హిందూ ధర్మం పేరుతో దేశంలో ఎక్కడో ఒకచోట ఈ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న దళితులపై, స్త్రీలపై, మైనార్టీలపై రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. ఈ మతోన్మాదులు నేడు ఏకంగా అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి తెగబడ్డారంటే, ఈ మతోన్మాదులు ఎంతకు బరి తెగించారో అర్థమైతుందన్నారు. దళితులపైన మైనార్టీలపైన తిండి పేరుతో దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ దేశంలో అలజడులను సృష్టిస్తున్నారన్నారు. ఈ రోజు దేశ ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి బరితెగించారన్నారు. ఈ దాడి భారత న్యాయ వ్యవస్థ పైన, మరియు భారత రాజ్యాంగం పైన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఇలాంటి మతోన్మాదులను దేశద్రోహులుగా గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.


# మర్రిగూడ ఉపాధిపై సామాజిక తనిఖీ.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై, సామాజిక తనిఖీ బృందాలు విచారణ మొదలుపెట్టాయి.. 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చ్ 2025 వరకు జరిగిన 454 పనుల ద్వారా ఖర్చు అయిన, ఆరుకోట్ల అరవై ఒక్క లక్షల రూపాయలపై, క్షేత్ర స్థాయి పరిశీలనతో పాటు, డోర్ విజిట్ ద్వారా లబ్ధిదారుల వివరాలను సేకరించి, ప్రజావేదికలో నివేదికను ప్రైసైడింగ్ అధికారికి సమర్పిస్తారు.. రికార్డుల నిర్వహణ, పనుల నాణ్యత, వేతనాల బదిలీలపై తనిఖీ చెయ్యనున్నారు. గత అడిట్ లో వచ్చిన సమస్యలపై, దృష్టి పెడుతూ ప్రభుత్వానికి రిపోర్ట్ ను అందించనున్నారు. తనిఖీ బృందాలలో ఎస్ఆర్పి చిన్నకేశవులు, రంజిత్ కుమార్, డిఆర్పిలు బాలరాజు, తిరుపతి, రజియా, శ్రీకాంత్, ఉన్నారు.



# సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ లో భారీ చేరికలు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మరియు బిఆర్ఎస్ నుంచి భారీగా చేరడం జరిగింది. బిజెపి పార్టీలో జిల్లా కార్యదర్శిగా ఉన్నా పిసరి సతీష్ రెడ్డి మరియు అతని అనుచరులు అయిన ఉమ్మెంతాల వెంకటేష్, ఉమ్మెంతాల రమేష్, కటికె హరీష్, కాట్న మనోహర్, మల్కి మానయ్య, తదితరులు మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పిసరి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఎట్ల ఎర్రవల్లి గ్రామం కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది దానికి బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి రావడంతో మరింత బలం చేకూరింది ఈ సందర్భంగా రాబోవు స్థానిక సంస్థల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాము. ఈ సందర్భంగా పిసరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... నేను బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు మండల యూత్ అధ్యక్షునిగా పని చేశాను మండలంలోని ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి భారీగా తరలి వస్తారు. అలాగే బిజెపిలో జిల్లా కార్యదర్శిగా పనిచేశాను అందులో నుంచి కూడా చాలామంది కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ లో చేరడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న వలన అలాగే ప్రజల అవసరాల నిమిత్తం పరిపాలన కొనసాగుతున్నది అలాగే ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో అందరం కాంగ్రెస్ పార్టీలో



చేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి సరి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి ఉమ్మెంతాల గోపాల్, వెంకట్ రెడ్డి, గొండ్ల మనోహర్ గౌడ్, గొండ్ల మాణిక్యం గౌడ్, శ్రీనివాస్ గుప్తా, కుమ్మరి శ్రీనివాస్, కాట్న శ్రీనివాస్ అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, నజీర్ ఖాన్, సర్దార్ ఖాన్, జగన్మోహన్ రెడ్డి బాల్ రెడ్డి, గొండ్ల లచ్చయ్య, పీసరి రవీందర్ రెడ్డి, పిసరి శ్రీనివాస్ రెడ్డి మల్కి ప్రవీణ్, మల్కి నర్సింలు, మల్కి మామయ్య, నక్కలపల్లి నారాయణ, సుదర్శన్ చారి, మల్లేపల్లి రాఘవేందర్ రెడ్డి, మల్లేపల్లి రవీందర్ రెడ్డి, ముత్యాల రెడ్డి, ఇబ్రహీం ఖాన్, అంజయ్య , వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మునుగోడులో అంబేద్కర్ విగ్రహం ముందు బీసీల నిరసన

**మునుగోడు అక్టోబర్ 7 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** బీసీ రిజర్వేషన్ చట్టాని గవర్నర్ ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుమేరకు మండల కేంద్రములో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ ఆధ్వర్యములో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు..రిజర్వేషన్ వాటాను అడ్డుకోవాలని చూడటం సిగ్గుమాలిన పని అన్నారు..కొండ వెంకన్న,కొండ మల్లేష్,బక్క కృష్ణయ్య, పంతంగి వెంకన్న,తన్నీరు నందివర్ధన్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి : రాఘవేందర్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతు పంటతో సాహసం చేసి నిరంతరం శ్రమించి సాగు చేసిన పంటకు ఎరువుల కొరత మరోవైపు సకాలంలో వర్షాలు లేక పంట సగానికి పైగా దిగుబడి తగ్గిపోయిందని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లికంటి రాఘవేందర్ అన్నారు. ఈ సంవత్సరం ఎన్నడు లేనివిధంగా ఎర్ర నల్లి వైరస్ ల బారినపడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట చేతికి అందిన తరవాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారుల చేతుల్లో అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు ఇబ్బందులు పడకుండా పత్తి కొనుగోలు చేయాలని కోరారు..

# ప్లాట్ డాక్యుమెంట్ మిస్సింగ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన బాతుక అనిత అనే వివాహిత ఒరిజినల్ ప్లాట్ డాక్యుమెంట్ పోయినట్లు బాధితురాలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 12.12.24లో మహమ్మద్ మిస్కిన్ బాబా వద్ద జడ్చర్ల లో 121 గజాల ప్లాటు కొనుగోలు చేశారు. గత రెండు మూడు రోజుల క్రితం ఒరిజినల్ ప్లాంట్ డాక్యుమెంట్లు తీసుకొని జడ్చర్ల లో గల ప్లాట్ వద్దకు వెళ్లి చూసుకుని తిరిగి బస్సులో వస్తుండగా డాక్యుమెంట్లు పోయినట్లు తెలిపారు. ఎవరికైనా దొరికితే 7675817346, 9951363595 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా వేడుకొంటున్నారు.

# 42 శాతం రిజర్వేషన్లను జీర్ణించుకోలేక అనగా తొక్కుతున్న రెడ్డి సంఘాలు

**-బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, బీసీలు వలిగొండ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలమంతా గత సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలని, రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలిసినదే, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికిక్షేత్రస్థాయిలో ప్రజాఉద్యమానికిపూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8 వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సిపిఎం గర్దాసు నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుబ్బ దానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా నాయకులు రాధారపు మల్లేశం, బొడిగె నవీన్, అలకుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# మునుగోడులో బీజేపీలో చేరికలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు..మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యములో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి సమక్షంలో పలువురు బీజేపీలో చేరారు..ప్రతి గ్రామ పంచాయితీలో బీజేపీ అత్యధిక మెజా రిటీతో గెలుపు పొందేలా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. జిల్లా,మండల, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీం వర్ధంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి మరియు ఆదివాసుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్య దైవం పోరాట యోధుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయం వలిగొండ లో ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి వారి చిత్రపటాలకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాల పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 07 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ మరియు మణుగూరు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి, ల్యాబ్ ఏర్పాట్లు, పరికరాల సరఫరా, విద్యార్థుల శిక్షణ కోసం ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల స్థితిని విపులంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏటీసీ కేంద్రాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏ టి సి కేంద్రాల ద్వారా సాంకేతిక శిక్షణ పొందిన యువత తక్షణ ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడతాయని స్పష్టంచేశారు. రుద్రంపూర్ ఏటీసీ కేంద్రంలో నిర్మాణ పనులు, ల్యాబ్ పరికరాల ఏర్పాటు, విద్యార్థుల శిక్షణ సదుపాయాల ఏర్పాట్ల



పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్ మరియు సిమ్యులేషన్ పరికరాల సరఫరా, శిక్షణ కోసం ప్రణాళికలను అధికారులు వివరించారు. కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పనులు వేగవంతం చేయాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో ఏవైనా ఆలస్యాలు జరగకుండా, సమన్వయంతో ముందుకు సాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు . అవసరమైన సవరణలు తక్షణమే చేయాలని, కేంద్రాలు విద్యార్థుల శిక్షణ కోసం పూర్తిగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి..

- బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే.ఎస్ రత్నం..
- నవాబ్ పేటలో ముఖ్య కార్యకర్తల సమావేశం.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి కే.ఎస్ రత్నం అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గం ఇంచార్జ్ కే. ఎస్ రత్నం పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ,ప్రధాని మోదీ పాలన గురించి ప్రజలకు వివరించాలని కోరారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు.పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ హయాంలో బిల్లుల రాక పలువురు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలున్నాయని ఆరోపించారు.హామీలు నెరవేర్చకుండా దొంగనాటకాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని సూచించారు. జెడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలలో పార్టీ పరంగా బలమైన అభ్యర్థులను నిలబెట్టి




గెలిపించుకోవడంతో పాటు జెడ్పీలను సైతం కైవసం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రతాపరెడ్డి, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గాలయ్య, మాజీ జిల్లా కార్యదర్శి సారా జగన్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,రత్నం, కార్యదర్శి రవి మాజీ సర్పంచ్లు జైపాల్ రెడ్డి,గోపాల్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,రవి, సీనియర్ నాయకులు లక్ష్మణ్, శివ ప్రభు,శ్రీశైలం,బూత్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్..

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** రాబోయే స్థానిక జడ్పిటిసి ఎంపిటీసీ ఎన్నికలలో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఆయా గ్రామాలకు చెందిన కొంతమంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులను స్థానిక తహసిల్దార్ రాజేందర్ రెడ్డి ఎదుట పోలీసులు మంగళవారం బైండోవర్ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో వివిధ నేరాలకు పాల్పడిన వ్యక్తులు కమ్మరి నరసింహాచారి నిడద వెల్లి, దానగాళ్ళ భానుచందర్, కొత్తపేట్,లిక్కి జంగయ్య కేశంపేట,కోసగ మహేష్ కేశంపేట,సిరిగిరి యెల్లస్వామి(అలియాస్) యెల్లయ్య కేశంపేట గ్రామాలకు చెందిన వ్యక్తులను స్థానిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యగా బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పై వ్యక్తుల నుండి బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 126 ప్రకారం మంచి ప్రవర్తనకు బాండు తీసుకోబడిందని,ఒక సంవత్సర కాలానికి శాంతి భద్రతలు పాటించాలని లేనిపక్షంలో శిక్ష తో పాటు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడేందుకు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలుగా చేపట్టామని ఇన్స్పెక్టర్ నరహరి తెలిపారు.





## తిరుమల వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్న శంకర్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కా శెట్టి చంద్రమోహన్

**క్రైమ్ మిర్రర్ శంకరపల్లి :** తిరుమల వెంకటేశ్వర స్వామిని శంకరపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ వారి స్నేహితులు కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు శంకర్పల్లి మండల ప్రజలందరి పైన ఉండి అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మొదటి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది అందులో భాగంగా మాట్లాడుతూ సునీత అన్ని పోషక విలువలతో కూడిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహార పదార్థాలనే పండ్లు పాలు గుడ్లు మొలకెత్తిన గింజలు జొన్నలు రొట్టెలు ఆకుకూరలు కూరగాయలుప్రతి నిత్యము మనం తీసుకునే ఆహారంలో ప్రతినిత్యం ఎదుగుతున్న పిల్లలకు ఎక్కువ మోతాదులో గర్భిణీ స్త్రీలు కడుపులో ఉన్న బిడ్డకు తనకు ఎక్కువ మోతాదులో ఎక్కువ పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్లాస్టిక్ వలన కూడా చాలా అనారోగ్యానికి గురవుతున్నామని పోషణ ఆరోగ్యం మీద అవగాహన కనిపించడం జరిగింది పోషణ మాసం పైనప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం సుశీల పద్మజ టీచర్ నర్ర సరళ అంగన్వాడి టీచర్లు దాడి అరుణ అపర్ణ ,జ్యోతి ,శోభ, కృష్ణవేణి ,మమత ఆశా కార్యకర్తలు సైదమ్మ, శైలజ ,జయమ్మ, కవిత ,మెట్ల సైదులు ,పాపయ్య, సరిత ,స్వరూప సుజాత తదితరులు పాల్గొన్నారు



# నవాబ్ పేట్ మండల జడ్పీటీసీ బరిలో లింగంపల్లి రాజశేఖర్ రెడ్డి.?



క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల వేళ నవాబ్ పేట్ మండలంలో రాజకీయ వేడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ స్థానాన్ని జనరల్ రిజర్వ్ చేయడంతో బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థిగా లింగంపల్లి రాజశేఖర్ రెడ్డి బరిలో సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. బీజేపీ పార్టీ ప్రతిష్టానం నన్ను విశ్వసించి అవకాశం ఇస్తే తప్పకుండా గెలిచి చూపిస్తానని అన్నారు. మండలంలో బీజేపీ పార్టీ తరపున మూడు సార్లు మండల ఉపాధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి చేసిన అనుభవం ఉందని ప్రజా సేవే నా ధ్యేయం" అని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలపై తన గళం వినిపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై పని చేసే యువ నాయకత్వం అవసరమని, రాజకీయాలు ప్రజా సేవకు వేదిక కావాలని తెలిపారు.

# పంచాయతీ సెక్రటరీల సంఘం అధ్యక్షులుగా గోన వంశీ కృష్ణ



మఱ్ఱిగూడ(క్రైమ్ మిర్రర్): మర్రిగూడ మండల అభివృద్ధి కార్యాలయం నందు, పంచాయతీ సెక్రటరీల సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించుకున్నారు. ఎంపిడీవో మునయ్య, ఎంపివో రవి అధ్యక్షతన ఎన్నికను పూర్తి చేసుకున్నారు. అధ్యక్షులుగా వట్టిపల్లి పంచాయతీ సెక్రటరీ గోన వంశీకృష్ణ, ఉపాధ్యక్షులుగా శివన్నగూడెం పంచాయతీ సెక్రటరీ లింగం లక్ష్మీ, ఉపాధ్యక్షులుగా యరుగండ్లపల్లి పంచాయతీ సెక్రటరీ ఇరిగి శ్రవన్, జనరల్ సెక్రెటరీగా కుదాబక్షుల్లి పంచాయతీ సెక్రటరీ శ్రీపతి ప్రసన్నబాబు, ట్రెజరరీగా రాజపేటతండా పంచాయతీ సెక్రటరీ పెరుమాళ్ళ మౌనిక ఎన్నికయ్యారు.

# ఆది కవి వాల్మీకి మహర్షి నేటి యువతకు ఆదర్శనీయుడు

గండిపేట్, (క్రైం మిర్రర్) : ఆదికవి వాల్మీకి మహర్షిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. అందులో భాగంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మున్సిపల్ కమిషనర్లు నాగేంద్ర బాబు, డిఈ నరేష్, మేనేజర్ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, జేఏవో కృష్ణయ్య, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# బోదులబండలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం

ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ, లయన్స్ ఐ హాస్పిటల్, వైరా ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50మందికి కంటి అపరేషన్స్ గుర్తించారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు లయన్స్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఐ హాస్పిటల్ చైర్మన్, ఐ హాస్పిటల్ నిర్వాహకులు లయన్ శ్యాంబాబు ఉండ్రు, డాక్టర్ రవిచంద, కంటి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, క్యాంపు చైర్మన్ గె ల్లా జగన్మోహన్ రావు, , వైస్



చైర్మన్ బెల్లంపల్లి శ్రీనివాస్, కో చైర్మన్ కనపర్తి కోటేశ్వరరావు ప్రెసిడెంట్ ఏటుకూరి వెంకటరామారావు సెక్రటరీ గెళ్ళ వెంకటరమణ గుప్తా ట్రెజరర్ వాసం లక్ష్మయ్య దండా రవీంద్రబాబు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కంచ ఐలయ్య 73వ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటాన్ని బహుకరించిన ప్రొఫెసర్ రామ్‌సింగ్

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్‌లోని పి.వి.నర్సింహ్మారావు విద్యాలయంలో కాలేజీ ఆఫ్ పశు వైద్యకళాశాల మామునూర్‌లో పశు పునరుత్పత్తి విభాగంలో ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ లాకావత్ రామ్‌సింగ్ మంగళవారం ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ చిత్రపటాన్ని గీసి తన 73వ జన్మదినం సందర్భంగా ఆయనకు అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ భారతదేశంలోనే ఒక పేరు ఉందని తన ప్రొఫెసర్‌గా, సామాజిక ఉద్యమకర్తగా అదే విధంగా అంబేద్కర్ భావజాలను దళిత బహుజన హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్‌ని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ కమిటీకి అడ్వైజర్‌గా కూడా రాహుల్‌గాంధీ నియమించారన్నారు. ఒకసారి కంచ ఐలయ్య చేస్తున్న సేవలకు గాను తను వెనుకబడిన జాతుల కోసం అదే విధంగా సమాజంలోని అనేక అసమానతలను క్వశ్చన్ చేయడంలోనూ చాలా ముందుంటారన్నారు. అదే విధంగా తాను రాసిన నవలలో కూడా చాలా పేరు పొందిన నేను హింధువునట్లయిత అనే నవల కూడా చాలా పాపులర్ ప్రజల్లోకి వెళ్లిన నవల అని అన్నారు. ప్రొఫెసర్ కంచ ఐలయ్య చాలా చాలా



సింప్లిసిటీతో తను నమ్ముకున్న సిద్ధాంతంతో పాటు అదే విధంగా తాను పుట్టిన ఊరులో 2002 ఇంగ్లీష్ మీడియం నెలకొల్పడం జరిగిందన్నారు. ఆ స్కూల్ నుంచి ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు బయటకు వచ్చి వివిధకంపెనీలలో వివిధ కళాశాలలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ ఇండియన్ ఇంగ్లీష్(208) దే రోజుననే తన బర్త్‌డే సెలబ్రేషన్ చేసుకోవడం గమనార్హం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్‌దేవరకొండ, ప్రొఫెసర్ సునీల్, ఆనంద్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ దేవరశెట్టి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హడావత్ సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్లు మంజూరు

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేయిస్తున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. సర్కిల్ పరిధిలోని పలు డివిజన్‌లో అత్యవసరంగా నిర్మించాల్సిన సీసీ రోడ్ల పనులకు చార్మినార్ జోనల్ కమిషనర్‌కు గతంలో విజ్ఞప్తి చేసి లేఖ అందించడంతో 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ డివిజన్‌లతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్ల అభివద్ధి పనుల కోసం జీహెచ్ఎంసీ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ జారీ చేసిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో రోడ్ల దుస్థితి ఒకటని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీసీ రోడ్లు అత్యవసరం అన్నారు. ప్రజల తరపున తాను చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని 10 కోట్ల విలువైన పనులకు త్వరితగతిన ఆమోదం తెలిపారన్నారు. ఈ సందర్భంగా చార్మినార్ జోనల్ కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో రోడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# దైవచింతనతో మానసిక ప్రశాంతత, దైవ భక్తి కలుగుతాయి



మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శ్వేతాకిరణ్‌కుమార్

గండిపేట(క్రైం మిర్రర్): దైవచింతనతో మానసిక ప్రశాంతత, దైవ భక్తి కలుగుతాయని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శ్వేతాకిరణ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ల్యాంకో



హిల్స్ రోడ్‌లో గల వీర హనుమాన్ దేఆవలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 500%-%600 మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోని అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్‌కుమార్, సంఘం అశోక్, భరత్‌రెడ్డి, బి.రాములు, శ్రీనివాస్, ప్రేమకుమార్, కరుణాకర్, నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ దేవాలయంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బైరాగిగూడ-నార్సింగి రోడ్డు సమస్యను పై అధికారుల దృష్టికి రోడ్డు సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించాలి





గండిపేట(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రోడ్డు సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, ఏ%-%బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్, మాజీ ఎంపీటీసీ బోగల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేతల ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యాదయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే ఆర్మీ రోడ్డు వర్షాల కారణంగా గుంతలమయంగా తయారైందన్నారు. ఆర్మీలోని రోడ్డును జేసీబీతో లెవల్ చేయడానికి వెళ్లగా ఆర్మీ అధికారులు అభ్యంతరం చేయడం జరుగుతుందన్నారు. పై అధికారులతో పర్మిషన్ తీసుకోవాలని తెలుపుతున్నారన్నారు. ఇదే విషయాన్ని కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం ద్వారా సమర్పించి పై అధికారుల నుంచి పర్మిషన్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు



గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వొలం యాదగిరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## మణికొండ మున్సిపాలిటీలో మహర్షి బోయ వాల్మీకి జయంతి

గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ మహర్షి బోయ వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యేఉలు టి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి విజయ్‌నాయుడు, కోశాధికారి పి.సహదేవ్‌నాయుడు, కార్యవర్గ సభ్యులు ఎం.రాజు. టి.రామకృష్ణ, జి.పరుశురాం, జి.చెన్నయ్య, టి.రమేష్, కమిటీ సభ్యులు, తదతరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన దోనిపాముల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు



చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మండల లింగస్వామి మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ మండల నాయకుడు మహమ్మద్ మహిమూద్, కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు పర్సనబోయిన సైదులు ,పులకరం లింగస్వామి తదితరులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తిరిగి మళ్ళీ సొంత గూటికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలువేరు నరేష్, నాగార్జున, రామాచారి, పుల్కరం సీతయ్య, గజనబోయిన జగన్, నాగార్జున, కోటాచారి, పరసనబోయిన మహేష్, నిలకంఠం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

గండిపేట, (క్రైం మిర్రర్) : ఆదికవి వాల్మీకి మహర్షి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. మంగళవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కమీషనర్ బి.శరత్ చంద్ర వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డి.చంద్రశేఖర్ రెడ్డి, డి ఈ ఈ యాదయ్య, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు..





## ఆటో డ్రైవర్స్ ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలి

**మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె.చంద్రశేఖర్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తు సక్రమంగా నడుచుకోవాలని మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె.చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. నార్సింగి ట్రాఫిక్ సీఐ పి.ఆంజనేయులు, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, ఎస్సై రాజేష్‌ల ఆధ్వర్యంలో నార్సింగి కెవిఎంఆర్ గార్డెన్‌లో ఆటో డ్రైవర్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ట్రాఫిక్‌లో ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన రూల్స్‌ను, ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తే పరిణామాలను సవివరంగా వివరించారు. ఆటో నడుపుతున్నపన్పుడు లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్‌ను తప్పకుండా క్యారీ చేయాలని, యూనిఫామ్ ధరించాలని, రాంగ్ రూట్స్‌లో వాహనాలను ఎట్టి పరిస్థితిల్లో నడపకూడదని సూచించారు.

## మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీ రమా సహిత సత్యనానరాయణ స్వామి వ్రతం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో స్ధానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంకా అసోసియేషన్ అధ్యక్షులు వొలం యాదగిరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఈ నెల 9వ తేదీన వివిధ కోర్సులకు వాక్ ఇన్ కౌన్సిలింగ్

గండిపేట(క్రైం మిర్రర్): ఈనెల 9వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశం కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు పిజేటిఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. అదేరోజు అనగా అక్టోబర్ 9వ తేదీ (గురువారం) మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బిటెక్ (ఫుడ్ టెక్నాలజీ), బిటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీఎస్సీ (ఆనర్స్), కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగ కేంద్రంలో నిర్వహించనున్నట్లు విద్యాసాగర్ వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్ లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు.

# ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులతో సమావేశం

**మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, నార్సింగి ట్రాఫిక్ సీఐ పారుపల్లి ఆంజనేయులు**



**గండిపేట(క్రైం మిర్రర్):** రెసిడెన్స్? వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో మంగళవారంమాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, నార్సింగి ట్రాఫిక్ సీఐ పారుపల్లి ఆంజనేయులు సమావేశమైయ్యారు. ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్వపల్లి వంశీ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మణికొండలోని వివిధ కాలనీలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ రద్దీ సమస్యలు, అక్రమణ తొలగింపుకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికలపై చర్చించారు. అనంతరం మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, నార్సింగి ట్రాఫిక్ సీఐ పారుపల్లి ఆంజనేయవులు, ఎస్సై రాజేష్‌గౌడ్, ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ సిబ్బందితో కలిసి అల్కాపూర్ టౌన్‌షిప్, వినాయకనగర్, బీఆర్‌సీ రోడ్, ఆంధ్రాబ్యాంక్ సర్కిల్, ప్రేరణ ఆసుపత్రి సమీపంలో ఎల్లమ్మ ఆలయం వంటి కీలక ప్రదేశాలను సందర్శించారు. ఈ ప్రాంతాలలో నివాసితులు ఎదుర్కొంటున్న ప్రధాన ట్రాఫిక్ అడ్డంకులు, సవాళ్లను అధ్యక్షులు అర్వపల్లి వంశీ ట్రాఫిక్ అధికారులకు వివరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించి, ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి, ఆక్రమణలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఫెడరేషన్ కోశాధికారి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శంకర్‌దేవ్, బాబురావు, శ్రీధర్, ఈసీ సభ్యులు డాక్టర్ అవినాష్, డెండి శ్రీనివాస్రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడామీలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు





**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడామీ(టీజీపీఏ)లో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడామీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలదండలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధర్మో రక్షిత రక్షిత అని మనం ధర్మాన్ని కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుంది అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రామాయణం చదవాలని, అందులోని ఆధ్యాత్మికత, నీతి, జీవన విలువలను అర్థం చేసుకోవాలని, రామాయణం మహాత్యం గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె.ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్స్ జి.వెంకటరావు, కె.నరహరి, పి.సి.వి.రమణ, భరత్, నాగేశ్వరరావు, డిఎస్పిస్ సతీష్‌కుమార్, సందీప్‌రెడ్డి, ఎన్.రామారావు, ఏ.తిరుపతి, కె.యాదమ్మ(ఎ.ఓ), అకాడామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నగర్, దుర్గా హిల్స్ ప్రాంతాల్లో కార్ పార్కింగ్ విషయంలో ఓనర్ల వేధింపులపై కిరాయిదారుల ఆవేదన






**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్, దుర్గా హిల్స్ ప్రాంతాల్లో ఓనర్లు-కిరాయిదారుల మధ్య కార్ పార్కింగ్ సమస్యలు పెరుగుతున్నాయి. స్థానిక కిరాయిదారులు తెలిపారు, కొంతమంది ఓనర్లు తమ వాహనాలను రోడ్లపై పార్క్ చేయడంలో ఇబ్బంది లేకపోయినా, రెంటల్ ఇళ్లలో ఉన్నవారు రోడ్డు పక్కన కార్లు పార్క్ చేస్తే ఫోన్ చేసి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయిదారుల అభిప్రాయం ప్రకారం, రోడ్డు పక్కన లేదా సందుల్లో ఎవరికి ఇబ్బంది కలగకుండా వాహనాలు పార్క్ చేస్తే ఏ ఒనర్‌కి వ్యతిరేకంగా ఫోన్ చేసి మానసికంగా ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి రోడ్లపై కార్ పార్కింగ్ చేయడం ఇబ్బంది కలిగించకపోవడం, కానీ రెంటర్లకే ప్రత్యేకంగా ఫోన్ చేసి ఆంక్షలు పెట్టడం కిరాయిదారులను ఆవేశపరిచింది. ఈ సమస్యకు సంబంధించి కిరాయిదారులు స్థానిక అధికారుల దృష్టిని ఆకర్షించి సమాన నిబంధనలు పాటించేలా, ఎవరిపైనైనా వివక్ష చూపకూడదని కోరారు. రోడ్డు పార్కింగ్ విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఈ వివాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు.